## 5. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచం




1. రెండవ ప్రపంచ యుద్ధకాలం నాటి బ్రిటిష్ ప్రధాని **విన్‌స్టన్ చర్చిల్.**
2. ట్రూమన్ సిద్ధాంతం ద్వారా సహాయం పొందిన దేశాలు **గ్రీసు, టర్కీ.**
3. మార్షల్ ప్రణాళిక ఒక **ఆర్థిక** ప్రణాళిక.
4. యూరప్ లో కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టడానికి అమెరికా రూపొందించిన కార్యక్రమం **మార్షల్ ప్రణాళిక.**
5. మార్షల్ ప్రణాళికకు ప్రతిచర్యగా ప్రారంభించబడినది **మాల్టోవ్** ప్రణాళిక.
6. బ్రస్సెల్స్ సంధి జరిగిన సం. 1948.
7. రష్యా విదేశాంగ శాఖా మంత్రి **మాల్టోవ్.**
8. వార్సా సంధిని నిర్వహించిన దేశం **రష్యా.**
9 బాండుంగ్ సమావేశం జరిగిన సంవత్సరం 1955.
10. అలీన ఉద్యమ రూపశిల్పి **జవహర్ లాల్ నెహ్రూ.**
11. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత తృతీయ కూటమిగా ఏర్పడ్డ దేశాలు **అలీన దేశాలు.**




12. సూయజ్ కాలువ వాటాలను ఇంగ్లాండుకు అమ్మినది **ఇస్మాయిల్ పాషా.**
13. సూయజ్ కాలువను జాతీయం చేసిన ఈజిప్టు అధ్యక్షుడు **అబ్దుల్ నాజర్.**
14. "న్యూడీల్ విధానాన్ని" ప్రవేశ పెట్టిన అమెరికా అధ్యక్షుడు **రూజ్ వెల్ట్.**
15. **మావో–ట్సే–టుంగ్** నాయకత్వంలో పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా అవతరించింది.
16. కాంగో స్వాతంత్ర్యం పొందిన సంవత్సరం **1960 జూన్ 30.**
17. రెండవ ప్రపంచయుద్ధంలో మిత్రపక్షాల సైన్యానికి నాయకుడు **ఐసన్ హోవర్.**



"న్యూడీల్ విధానాన్ని" ప్రవేశ పెట్టిన అమెరికా అధ్యక్షుడు రూజువెల్ట్

18. కాశ్మీర్ సమస్య **భారత్, పాకిస్తాన్** ల మధ్య కలదు.
19. మార్షల్ టిటో **యుగోస్లోవియాకు** అధ్యక్షుడు.
20. అమెరికాను సందర్శించిన మొదటి రష్యా పాలకుడు **నికితాకృశ్చేవ్.**
21. అట్లాంటిక్ చార్టర్ పై సంతకం చేసినవారు **రూజ్ వెల్ట్ – చర్చిల్.**
22. ప్రచ్ఛన్న యుద్ధం **USA** (అమెరికా) & **USSR** (రష్యా)ల మధ్య నెలకొన్నది.
23. అరబ్బులకు **యూదుల** కు మధ్య ఏర్పడిన సమస్యే పాలస్తీనా సమస్య.
24. పాలస్తీనా సమస్య పరిష్కారంగా ఏర్పడిన కొత్తదేశం **ఇజ్రాయిల్.**




25. ***NATO*** అనగా నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్ (1949 ఏప్రిల్ 4).
26. ***NNPT*** అనగా *Nuclear Non-Proliferation Treaty* అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం.
27. ***PLO*** అనగా *Palestine Liberation Organisation* పాలస్తీనా లిబరేషన్ ఆర్గనైజేషన్.
28. ***PLA*** అనగా *Peoples' Liberation Army* - పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ.
29. ***NAM*** అనగా *Non-Alignment Movement* - అలీనోద్యమము.




### ప్రశ్నలు – జవాబులు

**1. ప్రచ్ఛన్న యుద్ధం అనగానేమి ?**

జ. 1. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత అమెరికా, రష్యా రాజ్య కూటముల మధ్య సిద్ధాంతపరమైన విభేదాల వల్ల యుద్ధ వాతావరణమేర్పడింది.
2. ఈ రెండు కూటముల మధ్య ఏర్పడిన ఉద్రిక్త వాతావరణాన్ని 'ప్రచ్ఛన్న యుద్ధం' అంటారు.




**2. *NATO* ను గురించి వ్రాయుము.**

జ. 1. NATO అనగా నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్.
2. ఇది రష్యాకు వ్యతిరేకంగా 1949 ఏప్రిల్ 4 వతేదీన ఏర్పాటయింది.
3. అమెరికా, కెనడా, ఫ్రాన్స్, ఇటలీ, ఇంగ్లాండ్, గ్రీస్, టర్కీలు ప్రధాన సభ్యులు.
4. విదేశీ దురాక్రమణలకు వ్యతిరేకంగా పోరాడాలని నిర్ణయించారు.



**3. ట్రూమన్ సిద్ధాంతంను గూర్చి వ్రాయుము?**

1. గ్రీసు, టర్కీలలో కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టడానికి రూపొందించిన ప్రణాళిక ఇది.
2. దీనిని అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ ప్రతిపాదించినాడు.
3. ట్రూమన్ సిద్ధాంతం ద్వారా సైనిక, ఆర్థిక సహాయాన్ని గ్రీసు, టర్కీ దేశాలు పొందాయి.




**4. మార్షల్ ప్రణాళికను గూర్చి వ్రాయుము?**

జ. 1. ట్రూమన్ సిద్ధాంతానికి పొడిగింపే మార్షల్ ప్రణాళిక.
2. అమెరికా కార్యదర్శి "మార్షల్" ఈ ప్రణాళికను రూపొందించాడు.
3. రష్యా ఈ ప్రణాళికను వ్యతిరేకించింది.

**మార్షల్ ప్రణాళిక లక్ష్యాలు:**

1. యూరప్‌లో "కమ్యూనిజం" వ్యాప్తిని నివారించుట.
2. యూరప్‌ను ఆర్థికంగా పునర్నిర్మించడం.



మార్షల్ – మార్షల్ ప్రణాళిక రూపకర్త

**5. మాల్టోవ్ ప్రణాళికలోని ముఖ్యాంశాలేవి?**

జ. 1. మాల్టోవ్ ప్రణాళికను రష్యా విదేశాంగ మంత్రి మాల్టోవ్ ప్రతిపాదించెను.
2. రష్యా, బల్గేరియా, పోలెండ్, రుమేనియా ఇందులో సభ్యులు.
3. మార్షల్ ప్రణాళికకు ప్రతిచర్యగా రష్యా మాల్టోవ్ ప్రణాళికను ప్రతిపాదించెను.
4. ఈ ప్రణాళిక కమ్యూనిజం వ్యాప్తికి, కమ్యూనిస్ట్ దేశాల భద్రతకు ఉద్దేశించబడినది.



రష్యా విదేశాంగ శాఖా మంత్రి మాల్టోవ్

**6. అలీన విధానం అనగానేమి?**

1. అమెరికా ఆధిపత్యంలోని పెట్టుబడిదారీ కూటమిలో గానీ, రష్యా ఆధిపత్యంలోని సామ్యవాద కూటమిలో గానీచేరకుండా స్వతంత్ర విదేశాంగ విధానాన్ని కల్గియుండుటయే "అలీన విదానం".
2. ఇది భారత విదేశాంగ విధానం.
3. అలీన ఉద్యమ రూపశిల్పులు జవహర్ లాల్ నెహ్రూ (భారత్), నాజర్ (ఈజిప్ట్), సుకర్నో (ఇండోనేషియా).
4. తృతీయ శక్తిగా ఆవిర్భవించిన అలీన దేశాలు యుద్ధ నివారణకు, ప్రపంచ శాంతికి కృషి చేస్తున్నాయి.



అలీన ఉద్యమ రూపశిల్పి జవహర్ లాల్ నెహ్రూ

**7. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత సైనిక కూటములు ఏ విధంగా ఏర్పడ్డాయో వివరించండి?**

**<u>జ) రెండవ ప్రపంచ యుద్ధం తరువాత సైనిక కూటములు ఏర్పాటు:</u>**

1. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత పెట్టుబడిదారీ విధానానికి అమెరికా నాయకత్వం వహించింది.
2. కమ్యూనిజానికి రష్యా నాయకత్వం వహించింది.
3. రష్యా తూర్పు యూరప్‌లో కూటమిని ఏర్పరచుకోవటం ప్రారంభించింది.
4. కమ్యూనిజం వ్యాప్తిని వ్యతిరేకించటానికి అమెరికా మరో సైనిక కూటమిని ఏర్పరచింది.
5. ఆ విధంగా ప్రపంచంలో రెండు విరుద్ధ కూటములుగా ఏర్పడ్డాయి.
6. రష్యా కూటమిని వార్సా కూటమి అని అంటారు.
7. అమెరికా ఏర్పరచిన కూటమిని నాటో అని అంటారు.
8. ఈ రెండు కూటములు ఉద్రిక్త వాతావరణాన్ని సృష్టించాయి.
9. ఈ ఉద్రిక్తత పరిస్థితినే 'ప్రచ్ఛన్న యుద్ధం' అని కూడా అంటారు.



సూయాజ్ కాలువను జాతీయం చేసిన ఈజిప్టు అధ్యక్షుడు అబ్దుల్ నాజర్

NATO

***NATO*** అనగా నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్






సుకర్నో ఇండోనేషియా జాతీయోద్యమ నాయకుడు

K. S. BOOKS BY K. SURESH - 9441775926

**8. పాలస్తీనా సమస్య అనగానేమి?**

1. బ్రిటన్ ఆధీనంలో గల పాలస్తీనాలో యూదులు, అరబ్బులు ఉండేవారు.
2. యూదులకు, అరబ్బులకు మధ్య శత్రుత్వం ఉండేది.
3. పాలస్తీనా సమస్యను బ్రిటన్ **UNO** ముందుంచింది.
4. **UNO** పాలస్తీనాను యూదు, అరబ్ ప్రాంతాలుగా విభజించాలని సిఫారసు చేసింది.
5. **UNO** యూదులకు ప్రత్యేక ఇజ్రాయెల్ రాజ్యాన్ని ఏర్పరచింది.
6. ఫలితంగా అరబ్ లీగ్ ఇజ్రాయెల్ పై యుద్ధాన్ని ప్రకటించింది.
7. అయినా ఇప్పటికీ ఈరెండు దేశాల మధ్య ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి.




**9. కాశ్మీర్ సమస్య అనగానేమి?**

1. భారతదేశానికి 1947లో స్వాతంత్ర్యం లభించింది.
2. 1947లోనే భారత్, పాకిస్తాన్‌లు మత ప్రాతిపదికపై విడిపోయాయి.
3. జమ్మూ కాశ్మీర్‌ను భారతదేశంలో కలపాలని కాశ్మీర్ రాజు కోరారు.
4. కానీ కాశ్మీర్ పాకిస్తాన్‌లో భాగమని పాకిస్తాన్ వివాదాన్ని సృష్టించింది.
5. ఈ సమస్య వల్ల 1948, 1965 లలో భారత్ పాకిస్తాన్ యుద్ధం జరిగింది.
6. ఈవివాదాన్ని **UNO** ముందు ఉంచినప్పటికీ ఇప్పటికీ సమసిపోలేదు.




**10. సూయజ్ కాలువ సంక్షోభం గురించి వ్రాయుము.**

1. 1956లో ఈజిప్ట్ అధ్యక్షుడు నాజర్ సూయజ్ కాలువను జాతీయం చేసాడు.
2. అందువల్ల ఇంగ్లాండు ఈజిప్టుపై యుద్ధం ప్రకటించింది.
3. ఐక్యరాజ్య సమితి జోక్యం చేసుకుని యుద్ధాన్ని నివారించగలిగింది.
4. ఐక్యరాజ్య సమితి సూయజ్ కాలువను అంతర్జాతీయ రహదారిగా చేయగలిగింది.

**11. శాంతి పరిరక్షణలో ఐక్యరాజ్యసమితి పాత్ర/ ఐ.రా.స.సాధించిన విజయాలేవి?**

**<u>జ) ప్రపంచ శాంతి పరిరక్షణలో ఐక్యరాజ్యసమితి పాత్ర:</u>**

1. ఐక్యరాజ్య సమితి దేశాల మధ్య యుద్ధాలను నివారించగలిగింది.
2. డచ్ వారి నుంచి ఇండోనేషియాకు స్వాతంత్ర్యం సంపాదించి పెట్టింది.
3. అరబ్బులకు, యూదులకు మధ్య గల పాలస్తీనా వివాదాన్ని పరిష్కరించింది.
4. యూదుల కోసం ప్రత్యేకంగా ఇజ్రాయెల్‌ను ఏర్పరచింది.
5. దక్షిణ కొరియా మీద ఉత్తర కొరియా దురాక్రమణను నిలిపివేసింది.
6. సూయజ్ కాలువ విషయంలో ఇంగ్లాండుకు, ఈజిప్టుకు మధ్య ఏర్పడిన యుద్ధాన్ని నివారించింది.
7. కాశ్మీరు విషయంలో భారత్-పాక్‌ల మధ్య యుద్ధాన్ని నివారించుటకు ప్రయత్నించింది.
8. గ్రీస్, టర్కీల మధ్య ఏర్పడిన వివాదంలో సైప్రస్‌కు సహకరించింది.
9. దక్షిణాఫ్రికా నుండి నమీబియాకు స్వాతంత్ర్యం ఇప్పించింది.
10. సమగ్ర అణు పరీక్షల నిషేధ ఒప్పందం ఐక్యరాజ్యసమితి సాధించినదే.
11. బెల్జియం ఆధిపత్యం నుండి కాంగోను తప్పించింది.
12. ఇరాక్ ఆక్రమణ నుండి కువైట్‌కు స్వాతంత్ర్యం ఇప్పించింది.
13. ఇరాన్-ఇరాక్ సమస్యను పరిష్కరించింది.

14 దాదాపు 60 రాజ్యాలను సామ్రాజ్యవాద పాలననుండి విముక్తి చేయగలిగింది.




పాలస్తీనా లిబరేషన్ ఆర్గనైజేషన్




జమ్మూ కాశ్మీర్














స్టాలిన్ – రష్యాలో ప్రణాళికలను ప్రారంభించెను



ఫ్రాంకో – స్పెయిన్‌లో కమ్యూనిజంను వ్యతిరేకించినాడు



మార్షల్ టిటో యుగోస్లోవియాకు అధ్యక్షుడు

K. S. BOOKS BY K. SURESH 9441775926